కథా నిలయం
శ్రీకాకుళం




**క**మలా! మరోమారు ఆలోచించవే... ఇప్పుడు అంత కష్టపడి నువ్వు డ్రైవింగ్ నేర్చుకోవడం అవసరమా చెప్పు? మనిద్దరం బయటికి వెళ్తే నేనే నడుపుతున్నాను. పోనీ మన డ్రైవర్‌కి చెప్పనా... నువ్వు ఎప్పుడు బజారుకు వెళ్లినా ఎంచక్కా తీసుకుని వెళతాడు... కన్విన్స్ చేయబోయాడు కామేశం.

# చేయూత నేరం

అంతే... కమల అపర కాళికలా మారిపోయింది.

అంటే నా ప్రతీ ప్రోగ్రాం డ్రైవర్‌మీదగాని, మీమీదగానీ ఆధారపడి ప్లాన్ చేసుకోవాలా? మీ మగజాతి ప్రతీ విషయంలోనూ ఇంతే. మన పురుషాధిక్య సమాజంలో నాలాంటి స్వేచ్ఛాయుత భావాలున్న మహిళలకు పురోగతే లేదా? అంటూ వూగిపోయింది.

కేవలం డ్రైవింగ్ నేర్చుకోవడం అవసరమా అన్న మాటకు ఇంత లెక్చర్ అవసరమా? అవునూ... నువ్వు యం.కాం. చదివే రోజుల్లో ఎర్ర జెండా ఏమైనా పట్టుకు తిరిగావా? ఆసక్తిగా అడిగాడు కామేశం.

అవును కామ్రేడ్. అసలు కాలేజీలో మన పేరేమిటో మీకు తెలుసా?!... పద్మక్క!! హలో, స్టౌమీద పాలు పొంగినట్టున్నాయి. వస్తాను కామ్రేడ్... అంటూ వంటింట్లోకి వెళుతున్న కమలవైపు నిస్సహాయంగా చూస్తూండి పోయాడు కామేశం.

క్లినిక్ నుంచి వచ్చేసరికి వరండాలో డ్రైవర్‌తో పాటు మరో అపరిచిత వ్యక్తి వున్నాడు. నమస్తే సార్... అంటూ విష్‌చేసిన అతని వైపు చెయ్యివూపి, ఎవరన్నట్టు చూసాడు తమ డ్రైవర్‌వైపు.

"అయ్యా! అమ్మగారు రేపు ఉదయం నుంచి డ్రైవింగ్ క్లాసులకు వెళ్తారట. ఇతను ఇన్ స్ట్రక్టర్. అమ్మగారే పిలుచుకురమ్మన్నారు" అంటూ సెలవిచ్చాడు.

'హతవిధీ' అనుకుంటూ తన పనిలో మునిగిపోయాడు కామేశం.

మరుసటిరోజు ఉదయం ఆరు గంటల సమయంలో కారు హారన్ విన్పించి, ఎవరబ్బా అనుకుంటూ ఇంటి వరండాలోకి వచ్చాడు కామేశం.

గేటు బయట ఉన్న మారుతి కార్ ఫ్రంట్ సీట్లో వున్నాడు ఇన్‌స్ట్రక్టర్. అతని వెనుక సీట్లో సెటిలయ్యాడు కామేశం వాళ్ల డ్రైవర్. వాళ్ల కోసమే ఎదురుచూస్తున్నట్లు కంగారుగా బయటికి వచ్చిన కమలను చూసి ఖంగుతిన్నాడు డాక్టర్ కామేశం.

క్రితం రాత్రి వేసుకున్న నైటీతో, మెడలో సెల్‌ఫోన్‌తో బయలుదేరిన కమలను చూసి కంపరం పుట్టుకొచ్చింది అతనికి. "కమలా, ఏంటా డ్రస్? నువ్వు వెళ్తున్నది పరాయివాళ్ల కార్లో. అందుకు తోడు ఇద్దరు మగాళ్లముందు నెగ్లిజీలా ఉన్న నైటీతో ఎలా వెళ్తావు?" అంటూ నిలదీసాడు.

ఏం? మీరు మాత్రం పడుచుబాలుడిలా షార్ట్స్ వేసుకుని జాగింగ్ చెయ్యొచ్చుగానీ నేను ఇలా కారు నడపడానికి వెళ్లకూడదా? ఎదురు ప్రశ్న వేసింది.

'కామన్‌సెన్స్ లేకుండా మాట్లాడకు కమలా. బీయింగ్ ఎడ్యుకేటెడ్... అంత ఎక్స్‌పోజింగ్ డ్రస్ వేసుకోవడం నీకు ఇబ్బందిగా

**డాక్టర్ ప్రసాద్ కల్లూరి**

అనిపించడం లేదా? పైగా ఇన్నర్‌వేర్ కూడా వేసుకోలేదు నువ్వు' అన్నాడు సీరియస్‌గా.

'చూడండి... డ్రస్ అన్నది కేవలం పర్సనల్. ఆ విషయంలో నా స్వేచ్ఛను మీరు అడ్డగించడానికి ప్రయత్నిస్తే నేను సహించను' అంటూ సీరియస్‌గా వెళ్లి కార్లో కూర్చుంది. ఇంకా కదిలిస్తే మార్క్సిజం గురించి మతిచెడేలా లెక్చరిస్తుందని కామ్ అయిపోయాడు కామేశం. ఆ రాత్రి భోజనాల సమయంలో మొదటిరోజు డ్రైవింగ్ స్కూల్ అనుభవాలను ఆసాంతం వివరించింది కమల.

'నెససరీ ఈవిల్' కనుక 'ఊ'కొట్టక తప్ప లేదు కామేశానికి.

మరుసటిరోజు కారు రాకముందే తయారై గేటుదగ్గర నిలబడింది కమల. తన మర్యాద కాపాడుకోవడం కోసం కామ్‌గా ఉన్నాడు డాక్టర్ కామేశం.

వెనక సీట్లో కూర్చున్న డ్రైవర్ అమ్మగార్ని మెప్పించడం కోసం సమయం వచ్చినప్పుడల్లా కాంప్లిమెంట్స్ పాస్‌చేస్తూ కాలంగడపసాగాడు.

అంతా సవ్యంగానే జరుగుతున్నదని డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ సంతృప్తిపడేలోపు జరిగింది ఒక అనూహ్య సంఘటన.

ఎదురుగా వస్తున్న బైక్‌ని తప్పించడంలో, స్పేసింగ్ సరిగా తెలుసుకోలేక దాదాపు తగిలేంత దగ్గరగా తీసుకెళ్లింది కమల. దానిని నివారించడం కోసం అలర్ట్‌గా ఉన్న ఇన్‌స్ట్రక్టర్ ఇస్మాయిల్ గబుక్కున రెండు చేతులతో స్టీరింగ్‌ని పట్టుకుని లెఫ్ట్‌కి కట్ చేసాడు.

ఆ ప్రయత్నంలోనే అనుకోని పొరబాటు జరిగింది.

అలా కట్ చేస్తున్నప్పుడు అతని మోచేయి కమల ఛాతీకి తగిలింది. అంతే... ఏమాత్రం ఆలోచించకుండా సడన్‌బ్రేక్ వేసి, అతన్ని చాచి లెంపకాయ కొట్టింది కమల.


అతనికేమీ అర్థంకాలేదు... అంతకు ముందు ఎంతోమంది లేడీస్‌కి డ్రైవింగ్ నేర్పిన అనుభవమున్నా, ఇలాంటి సంఘటన ఎన్నడూ జరగలేదు.

"ఇడియట్, మగబుద్ధి పోనిచ్చుకున్నావు కావు. నీ చెయ్యి ఎక్కడ తగిలిందో నీకు తెలీదా? పైగా ఏమీ తెలియనట్టు పోజొకటి" అంది కోపంగా.

"క్షమించండి మేడమ్. నాకు మీ వయసున్న కూతురు వుంది. అలాంటిది మీరనుకున్నట్టు ప్రవర్తించేటంత నీచుణ్ణి కాదు. ఇప్పటికి కొన్ని వందలమంది లేడీస్‌కి డ్రైవింగ్ నేర్పిన నాకు ఇటువంటి అనుభవం ఎప్పుడూ ఎదురవలేదు" అన్నాడు బాధగా. క్షణంపాటు ఆగి అతనే "సడన్‌గా బైక్‌ని తప్పించే ప్రయత్నంలో నా మోచేయి మీకు తగిలివుండవచ్చు. అంతకు మించి ఏ దురుద్దేశ్యమూ లేదు" అంటూ వివరించాడు.

అప్పటికి ఆ అంకం పూర్తయింది. తన తొందరపాటుకి ఫీలయ్యింది కమల.

ఇంకా పదిరోజులన్నమాట... అను కున్నాడు కామేశం కమల గురించి. వారంరోజులు గడిచిపోయాయి. ఏ అవాంతరం లేకుండా తన భార్య డ్రైవింగ్ క్లాసెస్ పూర్తయితే, కొండకు నడిచివచ్చి, గుండు కొట్టించుకుంటానని మొక్కుకున్నాడు కామేశం. ఆ రోజు క్లినిక్‌కి బయలుదేరుతూంటే కామేశం ఎడమకన్ను అదిరింది. మనసు ఏదో కీడుని శంకించింది. ఏమి జరగబోతోందో అనుకుంటూ క్లినిక్ చేరుకున్నాడు. మధ్యాహ్నం పన్నెండుగంటలయింది. జనం కాస్త పలచబడ్డారు. ఓ కప్పు కాఫీ తెప్పించుకుని సిప్‌చేస్తున్న కామేశం గది




లోకి తలకి బలమైన గాయం తగిలిన ఓ ఇరవై సంవత్సరాల వయసువున్న యువకుడిని హడావిడిగా తెచ్చాడు కాంపౌండర్. అంతే... సగం తాగిన కాఫీని పక్కనపెట్టి, అలర్టయ్యాడు కామేశం.

తలకు గాయం బలంగా తగలడంతో అయిదు కుట్లు పడ్డాయి. కాస్త నెమ్మదించాక అసలేం జరిగిందని అడిగాడు ఆ క్షతగాత్రుడిని. అతను చెప్పిన వివరాలు వినేసరికి పక్కలో బాంబు బ్రద్దలైనట్లనిపించింది.

సదరు యువకుడు సైకిల్‌మీద వెళుతూంటే, వేగంగా ఓ మారుతీకారు వెనకనుంచి ఢీకొట్టిందట. ఎగిరిపడ్డ అతని తలకు రోడ్డు మధ్య ఉన్న డివైడర్ తగిలి గాయం అయిందట. పైగా ఆ కారు కనీసం ఆగకుండా వెళ్ళిపోయిందట. దెబ్బవల్ల తను అంతగా గమనించకున్నా, ఏదో డ్రైవింగ్ స్కూల్‌కి సంబంధించిన కారట. ఎవరో లేడీ డ్రైవ్ చేస్తున్నదని చెప్పాడు.

ఆ వాక్యం వినడంతో కామేశం మరింత కంగారుపడ్డాడు.

అంతలో మ్రోగింది కామేశం మొబైల్. నంబరు కమలది. కంగారుగా తీసాడు.

"హలో... నేనండీ కమలను. ఒక ముఖ్యమైన విషయం మీకు చెప్పాలి. ప్రక్కన ఎవరైనా వున్నారా" స్వరంలో కంగారు తెలుస్తోంది.

"ఫరవాలేదు చెప్పు" అన్నాడు కామేశం అంతకన్నా కంగారుగా.

'ఉదయం డ్రైవింగ్ క్లాస్‌లో ఓ సంఘటన జరిగింది. నా ముందు ఒక కుర్రాడు సైకిల్ మీద వెళుతున్నాడు. లైట్‌గా బ్రేక్‌వేసి పక్కకు తిప్పుదామనుకున్న నేను కంగారులో బ్రేక్ బదులు యాక్సిలేటర్ ప్రెస్‌చేసాను. అంతే... బలంగా అతని సైకిల్ వెనుకభాగాన్ని ఢీకొట్టింది కారు.

వాళ్ళు గుర్తుపట్టకముందే కారు ఆపకుండా ఇంటికివచ్చి, కారుని షెడ్‌లో పెట్టి డోర్ క్లోజ్ చేసాను. ఇన్‌స్ట్రక్టర్ ఇస్మాయిల్‌కి హార్ట్‌ఎటాక్

**అన్యాయం**

టీచర్: రెండు రెళ్ళు నాలుగు కదా! అదే విధంగా నాలుగు నాలుగులు ఎంతో చెప్పరా చందూ...

చందూ: ఇది అన్యాయం సార్! తేలికగా ఉండేది మీరు చెప్పేసి, కష్టమైనది నన్నడుగుతున్నారు.

వచ్చినంత పనైంది. వణికిపోతూ మనింట్లోనే కూర్చున్నాడు. కేసేమైనా అయితే మీరే చూసుకోవాలని అంటున్నాడు" అన్నది కమల.

"నీ మొహంమండ... అందుకే ఆ దిక్కుమాలిన డ్రైవింగ్ జోలికి వెళ్లొద్దని చెప్పాను. విన్నావా? నీ టైమ్ బాగుండబట్టి దెబ్బతగిలిన ఆ కుర్రాడు మన క్లినిక్‌కే వచ్చాడు ట్రీట్‌మెంట్‌కి. నేనేదో మేనేజ్‌చేస్తానుగానీ... నువ్వూ, నీ ఇన్‌స్ట్రక్టరూ సాయంత్రం వరకూ బయటికి తగలడకండి" అంటూ కోపంగా కట్ చేసాడు కామేశం. కుట్లుపడిన కుర్రాడు కాస్త కుదుటపడడంతో బయలుదేరతానంటూ లేవబోయాడు. అతణ్ని వారించాడు కామేశం.

"నీకు రక్తం బాగా పోయింది. నీరసం రేపటిదాకా ఉంటుంది. ఈ రోజంతా ఇక్కడే ఇన్‌పేషెంట్‌గా రెస్ట్ తీసుకో. రేపు సాయంత్రం డిస్చార్జ్‌చేస్తాను" అంటూ అతనికి ఎ.సి. రూమ్ అలాట్ చేయమని, కావలసిన తిండి, పండ్లు అవీ తెప్పించమని తన స్టాఫ్‌కి పురమాయించాడు.

ముక్కూమొహం తెలియని ఒక అనామకుడి కోసం డాక్టర్ అంతగా రియాక్టవడం సిబ్బందికి కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది.

నాలుగు రోజులు గడిచాయి. తన క్లినిక్‌కి తెప్పించాల్సిన ఎక్విప్‌మెంట్ కోసం ఆర్డర్ ప్లేస్ చేయడానికి చెన్నయ్‌కి బయలుదేరాడు డాక్టర్ కామేశం.

ముందుగా కమలతో "చూడూ, నాల్గు రోజుల్లో నేను తిరిగివస్తాను. ఈలోపు ఏ దిక్కుమాలిన ప్రయోగాలూ చేయకుండా కుదురుగా ఉండు. ముఖ్యంగా కారు జోలికి పోవద్దు. ఎక్కడికైనా వెళ్లదలిస్తే డ్రయివర్‌ని తీసుకెళ్లు" అని చెప్పాడు.

"సీత మంచి బాలిక" అన్నట్టు తల వూపింది.

అవసరంకొద్దీ బయలుదేరక తప్పలేదుగానీ... ఇంటిదగ్గర ఏమి ముంచుకొస్తుందో నన్న భయం అనుక్షణం వెంటాడుతూనే ఉంది.

రెండురోజులు కామ్‌గానే వుంది కమల. మూడవరోజు పురుగుతొలిచింది.

డ్రైవర్ ఎంత వారిస్తున్నా వినకుండా కారు నడపాలని పట్టుబట్టింది. యజమానురాలి మాటకు ఎదురుచెప్పేందుకు అవకాశం లేకపోయింది.

దాదాపు పది కిలోమీటర్లు బాగానే నడపగలిగింది. డ్రైవర్ కూడా కాస్త ఊపిరి పీల్చుకున్నాడు.

కారు బాగా నడిపిన సందర్భంగా ట్రీట్ ఇస్తానంటూ రెస్టారెంట్‌కి తీసుకెళ్లింది అతన్ని, వద్దన్నా వినకుండా. కావలసినవి ఎంచక్కా తిన్నారు. మంచి మ్యూజిక్ విన్నారు.

అప్పటికే రాత్రి పదిగంటలవడంతో బయలు దేరదామన్నాడు డ్రైవర్. తాను నడుపుతానంటున్నా వినకుండా, బలవంతంగా స్టీరింగ్ ముందు కూర్చుంది కమల.

స్టార్ట్‌చేసి వెనక చూసుకుంటే, రియర్

వ్యూలో క్లియర్‌గా కనిపిస్తోంది. రివర్స్ చేసినపుడు చాలా జాగ్రత్తగా వుండాలి. అందుకు భిన్నంగా తన డ్రైవింగ్ స్కిల్‌మీద ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కారును వేగంగా పోనిచ్చింది కమల. అంత స్పీడ్‌లో కారుని కంట్రోల్ చేయలేకపోయింది.

ఫలితం, వేగంగా వెనక్కువచ్చిన కారు రెస్టారెంట్ గేటు దగ్గర కాపలా ఉన్న సెక్యూరిటీ గార్డ్‌ని గుద్దుకోవడం, క్రిందపడ్డ అతని కుడి కాలి మీద నుంచి వెళ్లడం జరిగిపోయాయి అంతే వేగంగా. అతను అరిచిన అరుపుకి రెస్టారెంట్ సిబ్బంది బయటికి పరిగెత్తుకొచ్చారు.

అందరికన్నా ముందుగా తేరుకున్నది డ్రైవరే.

ముందుగా డ్రైవింగ్ సీటులో వున్న కమలను దిగమని తను అక్కడ కూర్చున్నాడు. కారు దగ్గరకు వచ్చిన సిబ్బంది ముందుగా దెబ్బ తగిలిన సెక్యూరిటీ గార్డ్‌ని వెంటనే దగ్గర్లో ఉన్న హాస్పటల్‌కి పంపించారు. కమల ఇంకా డీప్ షాక్‌లోనే ఉంది.

నిర్లక్ష్యంగా కారు నడిపి, గార్డుకి కాలు విరిగేలా చేసినందుకు డ్రైవర్‌కి ఆరునెలల శిక్ష పడింది. అతనేమీ మాట్లాడలేదు.

తనను కలుసుకోవడానికి జైలుకు వచ్చిన కామేశాన్ని, కమలను చూసి కన్నీరుపెట్టుకున్నాడు డ్రయివర్. తనలాంటి ఓ సామాన్య వ్యక్తికి వుండడానికి ఔట్‌హౌస్ ఇవ్వడమే కాక ప్రతీ అవసరంలోనూ ఆదుకుంటూవచ్చారు డాక్టర్ దంపతులు. అటువంటి తన యజమానురాలికోసం ఆ మాత్రం చేయడం పెద్దగొప్పగా అతను భావించలేదు.

"సార్, ఎక్కడినుంచో వచ్చిన నాకు వుండడానికి ఇల్లు, చేయడానికి ఉద్యోగం ఇచ్చారు.

**అనిపిస్తుందంతే...**

వివాహం చేసుకోని పురుషుల కంటే వివాహం చేసుకున్న పురుషులే ఎక్కువ కాలం జీవిస్తారట... నీకు తెలుసా?

నువ్వు పొరబాటు పడుతున్నావు. 'ఎక్కువ కాలం జీవించినట్లు' అనిపిస్తుందంతే...

అలాగే ఇంకో చిన్న సాయం చెయ్యండి. నేను ప్రతినెలా ఇంటికి డబ్బు పంపకపోతే మా వాళ్లు కంగారుపడతారు. కాబట్టి మీరు నాకిచ్చే జీతం నా అడ్రస్‌కి పంపండి" అన్నాడు అభ్యర్థనగా.

అంగీకారసూచకంగా తల వూపగలిగాడే గాని, అంతకన్నా ఏమీ మాట్లాడలేకపోయాడు కామేశం. కమల ఏమీ మాట్లాడలేని ట్రాన్స్‌లో వుండిపోయింది.

ఆ రాత్రంతా ఏమీ మాట్లాడకుండా ముభావంగా ఉన్న కమలను చూసి కంగారుపడ్డాడు కామేశం. కానీ, ఆమెను కదిలించలేదు.

మరుసటి ఉదయం కాఫీ తాగుతున్న కామేశం ఎదురుగా వచ్చి కూర్చుంది కమల. ఏమిటన్నట్టు చూసాడు కామేశం.

"మన డ్రైవర్ మన ఇంటి పరువు కాపాడటం కోసం 'చేయని నేరం' తనపై వేసుకుని జైలుపాలయ్యాడు. నిజం చెప్పాలంటే అతనికి మనం గొప్పగా చేసిందేమీ లేదు. అందుకే నేనొక నిర్ణయానికి వచ్చాను. ఇప్పుడు మనకున్న కారుని అతనికిచ్చేసి, టాక్సీగా నడుపుకోమని చెబుదామనుకుంటున్నాను. మీకు అభ్యంతరం లేకపోతే... అన్నది ఓ నిర్ణయానికి వచ్చినట్లు.

ఒక మంచి నిర్ణయం తీసుకున్న తన భార్య వైపు అప్రిషియేటింగ్‌గా చూసాడు డాక్టర్ కామేశం. ●